

వివరాలు మెయిన్‌లో..

సాగర్‌లో ఏపి గవర్నర్ పర్యటన

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 19 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# 100శాతం సంపూర్ణ బంద్

డిపోలకే పరిమితమై కదలని బస్సులు, తెరువని స్కూళ్లు, మూసి వేసిన వాణిజ్య వ్యాపార సంస్థలు.. బ్యాంక్‌లు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బంద్‌లో బిసి సంఘాల జెఎసి, కాంగ్రెస్,సిపిఐ,బిఆర్ఎస్, సిపిఐ(ఎం),బిజెపి,టిజెఎస్‌తోపాటు ప్రజాసంఘాలు

నల్లగొండలో పవన్ మోటార్స్ షోరూంపై రాళ్లు విసిరిన ఆందోళనకారులు

ప్రజాపక్షం/నల్లగొండ : బిసి లకు 42శాతం సాధనకు బిసి జెఎసి ఆధ్వర్యంలో బంద్ ఫర్ జస్టిస్ పేరుతో చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ నల్లగొండ జిల్లాలో వంద శాతం సంపూర్ణగా జరిగింది.పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.బంద్‌లో కాంగ్రెస్,సిపిఐ,బిఆర్ ఎస్,సిపిఎం, బిజెపి,టిజెస్ తోపాటు బిసి సంఘం జెఎసి,ప్రజాసంఘాలు, సంపూర్ణ మద్దతు తెలిపి బంద్ లో పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బస్‌డిఫో ముందు తెల్లవారు జామున 4 గంటలకు పెద్ద ఎత్తున నాయకులు చేరుకొని బంద్ పాటించారు. దీనితో ఆర్ టి సి బస్సులు బయటికి రాకుండా ఆడుకోవడంతో ఎక్కడిబస్సులు అక్కడే నిలిచిపోయావి..అదేవిదంగా స్కూల్‌లు కళాశాలలు, బ్యాక్ ఉద్యోగులు, వ్యాపార, వాణిజ్య సంస్థ లు బంద్ స్వచ్ఛందంగా బంద్ చేశారు. నల్లగొండ పట్టణంలో చర్లపల్లి వద్ద ఉన్న పవన్ మోటార్ షోరూం బంద్ చేయకపోవడంతో ఆందోళన కారులు షోరూమ్ పై రాళ్లు విసరడంతో అద్దాలు పగిలిపోయాయి. నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, మునుగోడు, నాగార్జున సాగర్,నకేరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండలలు, గ్రామాలలో సైతం స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

**బిసిలకు వాటా ఇవ్వకుండా అణచివేత చర్యలకు పాల్పడుతున్న నరేంద్ర మోడీ : సిపిఐ**

బిసిలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్లగొండలో జరిగిన బంద్‌లో సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర దేశంలో బీసీలు తమ వాటా కొరకు పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడడం దారుణమని విమర్శించారు. ఈ నిరసన బంద్ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,గురజా రామచంద్రం,జిల్లా సమితిసభ్యులు సురిగి చలపతి, బొడిగె సైదులు, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి, వి.లెనిన్, దోటి పండరి, అక్కలయ్య,కోమాటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి,ముండ్ల ముత్యాలు, బి వెంకటయ్య, రామకోటి, యూసఫ్, మదర్, నారాయణ, రామచంద్రం, సుజాత ,విజయ తదితరులు పాల్గొన్నారు.

**బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బిసి బంద్‌కు మద్దతుగా శనివారం నల్లగొండలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పున్న కైలాస నేత, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్,నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, గురిజ వెంకన్న గౌడ్,



నల్లగొండలో..





మామిడి కార్తీక్, గాలి నాగరాజు, జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు





భువనగిరిలో..



సూర్యాపేటలో..



మిర్యాలగూడలో..

# బంద్ విజయవంతం







**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : బీసీ రిజర్వేషన్లకు తెలంగాణలో ఉన్న వర్గాలపై పోరాటం నిరంతరంగా చేయాల్సిన అవసరం ఉందని వివిధ పార్టీల బీసీ నాయకులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సమన్వయకర్త మెరుగు మధు, మాటూరి అశోక్‌ల ఆధ్వర్యంలో బిసి జేఏసీ బంద్ సందర్భంగా బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బీఎస్పీ దలిత సంఘాలు, మైనార్టీ సంఘాలు, బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావు కార్యక్రమానికి హాజరైన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీసీలందరు సహకారంతో రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన బాధ్యత మన సమాజం పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబెద్ చిస్థి, పోత్నక్ ప్రమోద్ కుమార్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, సాబానకార్ వెంకటేష్, దేవరకొండ నరసింహాచారి, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాయ దశరథ, కూర వెంకటేష్, రత్నపురం బలరాం, ఏవి కిరణ్, ఏశాల అశోక్, ఎనబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు బందును మండల కేంద్రంలో అఖిలపక్షం బడుగు బలహీన వర్గాల కులాలతో ఎస్టి, ఎస్సి నాయకుల మద్దతుతో శనివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ అఖిలపక్ష నాయకులు అన్ని బీసీ కుల సంఘాల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్టి నాయకులు మహా ధర్నాలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్** : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేట్ నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు



శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారి పై నిరసన తెలియజేశారు. ఈ ర్యాలీలో నాయకులు గోలి పింగళి రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, గూడూరు నరోత్తం రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, రాచమల్ల శ్రీనివాస్, సురకంటి సత్తిరెడ్డి, భువనగిరి సదానందం గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మల్లగారి శ్రీనివాస్ గుప్తా, పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, బీసీ సంఘాల నాయకులు జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/మోటకొండూరు** : తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మోటకొండూరు మండల అఖిలపక్ష నాయకులు, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు నిరసన బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు భూమండ్ల ఐలయ్య, రేగు సిద్దయ్య, గాదెగాని మాణిక్యం ,కొల్లూరి ఆంజనేయులు, ఎగ్గిడి కృష్ణ, సిరబోయిన కొమురయ్య, భూమండ్ల బాలరాజు ,వడ్డె బోయిన మహేందర్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ మోటకొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో, కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెంలలో సిపిఐ, సిపిఎం, కాంగ్రేస్ పార్టీలు ఒక వైపు బిజేపి దాని అనుంబంద సంఘాలు మరోవైపు పోటా పోటీగా పోలీసుల పహారలో నిరసనలు తెలుపుతూ రోడ్లపై బైటాయించారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : బిసి రిజర్వేషన్లు 42 శాతం హైకోర్టు స్టే ఎత్తివేయాలని బిసి సంఘాల ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్‌కు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్, నేతలు మద్దతు ఇచ్చి నిరసనలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాపంగా నిర్వహించిన బంద్ కార్యక్రమం సంపూర్ణంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , తిప్పర్తి రాములు, కాంగ్రేస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,కాంగ్రేస్ పార్టీ పట్టణ అద్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, దోటి వెంకటేశ్ యాదవ్ అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో న్యాయ ప్రక్రియ పరంగా అమలయ్యే విధంగా కృషి చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ శనివారం బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం చండూరు ఆర్డీఓ శ్రీదేవికి మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ , కోమటి వీరేశం , బోడ ఆంజనేయులు ,భూతరాజు శ్రీహరి, ఆవుల అశోక్ , శివ, శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాల:** బిసిలు తలపెట్టిన బంద్ నల్లగొండ జిల్లా చిట్యాలలో విజయవంతం అయ్యింది. అన్ని వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపాయి. అన్ని రాజకీయ పక్ష నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌లో సిపిఐ నాయకులు ఎండి అక్బర్, జిల్లా సత్యం, షేక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పోకల దేవదాసు, మారగోని ఆంజనేయులు, కాటం వెంకటేశ్వర్లు, గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, జడల చినమల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, టిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, కూరెళ్ళ లింగస్వామి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బిసిలకు 42 శాతం



రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసి ఆధ్వర్యంలో తలపెట్టిన బిసి బంద్ కొండమల్లేపల్లి పట్టణంలో శనివారం సంపూర్ణంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటు శనివారం బీ.సీలు చేపట్టిన కోదాడ బంద్ విజయవంత అయ్యింది. కోదాడ పట్టణ కాంగ్రేస్, బి.ఆర్.ఎస్, బిజేపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమెక్రసీ రాజకీయ పార్టీలతో పాటు







ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, గిరిజన, మైనార్టీ విద్యార్థి ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొన్నాయి.

బి. సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బి. సి. సంక్షేమ సంఘం అధ్వర్యంలో సంగ నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణ రంగాథియేటర్ సెంటర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామకృష్ణ యాదవ్, ఇనుగుర్తి వెంకటరమణాచారి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బి.సి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాదవ్ అన్నారు. శనివారం కోదాడ బి.సి బంద్ అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బి.సిలను మోసం చేయాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని, బి.సిలు గమనించి రిజర్వేషన్లు అమలు అయ్యేంత వరకు ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె నయీం, దొంగరి శ్రీను, కర్ల సుందర్‌రావు, చలిగంటి వెంకట్, సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ, క్రాంతికుమార్, ఉపేందర్‌యాదవ్‌లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం** : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, పార్లమెంట్‌లో చట్టసభలో అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం బిసి బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందర మల్లేశ్వర్ రెడ్డి, షేక్ దస్తగిరి, మోహన్ రెడ్డి, పంతులు, జాన్మియా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి ఐకాస పిలుపు మేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం నియోజక వర్గ కేంద్రంలో బిసి బంద్ విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గోపగాని రమేష్, గోపగాని శ్రీను, తడకమల్ల రవికుమార్, పోలెపాక పరమేష్ పాల్గొన్నారు.



# బిసి సంఘాల బంద్‌కు అఖిలపక్షం మద్దతు







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసింది. తెల్లవారుజామునే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐయూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, వడ్డెర సంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో బస్టాండ్‌లోని ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. బస్సులు నడవకపోవడంతో ప్రయాణీకులు కొంత ఇబ్బంది పడ్డారు. వ్యాపార దుకాణాలు, హోటళ్లు, పెట్రోల్ బంక్‌లు, బ్యాంకులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసి వేసి బంద్‌కు సహకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అంజనపల్లి రామ లింగం, బిల్లా కనకయ్య, కె.షమీమ్, రాములు, యాదగిరి, వెంకటేశ్వర్లు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, గౌతంరెడ్డి, పాండు, మంగా రెడ్డి, రామ్మూర్తి, వస్కుల మట్టయ్య, చిరుమర్రి కృష్ణయ్య, రామలింగయ్యయాదవ్, మెరుగు రోశయ్య, వెంకటేష్‌గౌడ్, షోయబ్, రాజు, నాగేశ్వర్‌రావు, తాళ్లపల్లి రవి, తిరుమలగిరి అశోక్, పోగుల సైదులు, జయరాజు, చేగొండి మురళీ, బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌గౌడ్, చిరంజీవి పాల్గొన్నారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బీజేపీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బిసిబంద్‌లో భాగంగా శనివారం పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి కృష్ణయ్య, రామలింగయ్యయాదవ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, చిలుకూరి బాలు, గుండు నరేందర్, బసవయ్యగౌడ్, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్‌రెడ్డి, అజహర్, వెంకటేష్‌గౌడ్, షేక్ జిందా, కొమ్ము శ్రీనివాస్, సికిందర్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

**శిఖండి పాత్ర పోషిస్తున్న బిజెపి... జూలకంటి**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బిజెపి రాష్ట్రంలో శిఖండి పాత్ర పోషిస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం తలపెట్టిన బంద్‌లో ఆయన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన మాట్లాడారు. బిల్లు ఆమోదించాల్సిన గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంట్‌పై బీజేపీ ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొచ్చి అమలు చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.

**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ధర్నా...**

పట్టణంలోని రెడ్డికాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి సుమారు 300 మంది కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలి నిర్వహించి స్థానిక బస్టాండ్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి మాట్లాడుతూ బీసీల అణచివేతకు చరమగీతం పాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై మసిపూసి మారేడుకాయ చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల రాములుగౌడ్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, కట్టా మల్లేష్‌గౌడ్, మ గ్ధూం పాషా, ఇలియాస్, వజ్రం, ఐల వెంకన్న, భీమ్లా నా యక్, దుర్గా ప్రసాద్, సత్యనారాయణ, ఈశ్వ రాచారి, పో లు నాగార్జున, రవినాయక్, ఎండి.షోయబ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : బిజెపి పార్టీ మినహా అన్ని పార్టీల మద్దతుతో అఖిలపక్ష బీసీ జేఏసీ బీసీ బంద్ మండల వ్యాప్తంగా ప్రశాంతం జరిగింది. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టీడీపీ, బహుజన ప్రజాశక్తి ఎమ్మార్పీఎస్, ఇతర కుల సంఘాల నేతలు మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, బిఆర్ఎస్ పార్టీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, బాత్క లింగస్వామి, పార్టీ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గోడల్ల భూషణ్ గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : బీసీ జేఏసీ పిలుపుమేరకు బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల మద్దతు పలకడంతో మండల కేంద్రంలోని అన్ని రాజకీయ పార్టీలు నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య, బీసీ సంఘం నాయకుడు గణం నరసింహ, కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసచారి, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బీజేపీ నాయకుడు బచ్చన గోని దేవేందర్, చిలువేరు అంజయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ** : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వలిగొండ మండలం అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బహుజన సమాజ్వాది పార్టీ, టిడిపి, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి రహదారిని స్తంభింపజేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ నాయకులు ఎలగందులు అంజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కనకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, కాసుల వెంకటేశం, పాలకూరల వెంకటేశం, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు శనివారం వలిగొండ పట్టణ కేంద్రంలో నిరసనలు వ్యక్తం చేసి బంధులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై శనివారం తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసి ఆధ్వర్యంలో తలపెట్టిన సంపూర్ణంగా బంద్ జరిగింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంక్‌లు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో బిసి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, రామకృష్ణరెడ్డి, రాజు, శ్రీనివాస్, డా. వెంకన్న, సత్తయ్య, శ్రీను, సిపిఐ మండల కార్యదర్శి రామచంద్రయ్య, యాదయ్య, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** కాంగ్రెస్ పార్టీ, వివిధ సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం బీసీ బిల్లుకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. శనివారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటూ చేపట్టిన బంద్ లో కాంగ్రెస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కోట నాగిరెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, చెవ్వాకుల రాజు, గోర్ల ఈదయ పొదిల కృష్ణ, మజహార్ మొహినుద్దీన్,వెంపటి శ్రీనివాస్, కరెడ్ల నరసింహ, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కాకునూరి చిన్న నారాయణ, కూరాకుల శ్రీనివాస్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం రాష్ట్ర బందులో భాగంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్,పఠాని శ్రీను,మునగాల నారాయణ రెడ్డి,వెంకటా చారి,ఎలిజాల రమేష్,సంపత్,లింగస్వామి,బీసీ సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్,విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో బిజెపి ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని విడనాడాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, బిసి సంఘాల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి జెఏసి పిలుపులో భాగంగా బంద్ విజయవంతమైంది. అఖిలపక్ష పార్టీ నాయకులు ఉదయం 4 గంటలకే కొత్తబస్టాండ్‌లోని ఆర్‌టిసి బస్ డిపో వద్దకు చేరుకొని బస్సులు బయటికి రాకుండా గేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, బిసి, ప్రజా సంఘాల నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మల్లు నాగార్జున్ రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, కుంట్ల ధర్మార్జున్, కొత్తపల్లి శివకుమార్, వై వెంకటేశ్వర్లు, ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, యాతాకుల రాజయ్య, చింతలపాటి చిన్నశ్రీరాములు, ఎర్ర వీరస్వామి, చల్లమల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె** : పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి అమలు చేయాలని రాజకీయ, బిసి సంఘాల నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర వ్యాప్త బిసి బంద్‌లో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు, బిసి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సుమారు గంటకు పైగా సూర్యాపేట ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టిపెల్లి సైదులు, సాలయ్య, ములుకూరి గోపాల్‌రెడ్డి, అయితబోయిన వెంకన్న, బొల్లం నారాయణ, కారింగుల కనకయ్య, బొల్లం నారాయణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నూతనకల్** : స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బిసి సంఘాల ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బంద్ మండలంలో విజయవంతం అయ్యింది. బిసి సంఘాలు తలపెట్టిన బంద్‌కు కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐఎంఎల్ మద్ధతు తెలిపి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మున్న మల్లయ్య యాదవ్, కందాల శంకర్ రెడ్డి, దరిపెల్లి వీరన్న, బంటు బద్రి, జనార్ధన్ గౌడ్, సాయిలు గౌడ్ పాల్గొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే



**ప్రజాపక్షం/చివ్వెంల** : బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శనివారం రాష్ట్ర బంద్ సందర్భంగా చివ్వెంల మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో, ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేసి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, కాంగ్రెస్ మైనార్టీ సెల్, నాయకులు జాఫర్, మునీర్‌ఖాన్, కోడి వెంకన్న, శిగ నర్సయ్య, మోర కోటి, శిగ సైదులు, దిలీప్, బిక్షం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్‌లో చట్టసభలు అమలు చేయాలని సిపిఐ, ఎంఆర్‌పిఎస్, బిసి సంఘాల ఆధ్వర్యంలో బిసిబంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని పలు షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి, ఉస్తెల సృజన, షేక్ అమీర్‌సాబ్, వీరబాబు, సత్యం, రాకేష్, బాలచందర్, ఏసు, రాజు, సురేందర్, బానోత్ సైదా, ధరావత్ కృష్ణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి** : కేంద్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిసిలకు సరైన న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్, సిపిఎం, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు మండల కేంద్రంలో జనగాం సూర్యాపేట రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, షాపులను బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, పోలెబోయిన కిరణ్ కుమార్, వజ్జె శ్రీనివాస్, గుండగాని సోమేష్ గౌడ్, ఈదుల వీరపాపులు, పోలెబోయిన లింగయ్య, ధర్మాజీ, గుడిపల్లి మధుకర్ రెడ్డి, అవిలయ్య, మహారాజు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** బిసి జేఏసి రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడంతో బంద్‌కు మద్దతుగా శనివారం డిండి పట్టణంలోని వ్యాపార సంస్థలను బంద్ నిర్వహించి శ్రీశైలంహైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ బంద్‌లో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రమేష్, పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్ నాయకులు శైలేష్, కాశన్న, వెంకటేష్, రవీంద్ర, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌గౌడ్, సలయ్య, సాయి, నవీన్, ఖలీం, రాములు, రాఘవ, రషీద్, ఫీర్ మహ్మద్, గోవర్ధన్, బిసి నాయకులు రవి, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మునుగోడు:** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటా యించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు శనివారం మండల కేందంలో సిపిఐ కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, టిడిపి,డిఎస్‌పి పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం, బోల్గూరి నర్సింహా, తిర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బూడిద లింగయ్య యాదవ్, గుంటుజు వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు వెంకన్న బీమనపల్లి సైదులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** సాగర్ లో బీసీ బంద్ సంపూర్ణంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల కోసం పిలుపునిచ్చిన బీసీ బంద్ శనివారం ఉదయం 6గంటల నుంచే మొదలైంది.త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ బంద్ కొనసాగింది.



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం తిరుమలగిరి మండల కేందంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బిసిబంద్ విజయవంతమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షనాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, అనుముల అంజి, రాచమళ్ళ ఆంజనేయులు, నర్సింగ్ వెంకటేశంగౌడ్,షేక్ సుభాని,చెన్నబోయిన లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి,పిట్టల కృష్ణ,ఇరిగి రవి,అనుముల జీవన్,దండం శీను,కోమల్ల బుచ్చిబాబు,అల్లం రాజు, పిట్టల తిరుమల్, ఎల్లయ్య,చాంద్ బాషా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి** : తెలంగాణ రాష్ట్ర బీ సి రిజర్వేషన్ల జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ బంద్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల కలయికతో విజయవంతంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన బంధు కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ రాజ్యాధికారం వచ్చేదాకా పోరాటం చేస్తామని బీసీ నాయకులు స్పష్టం చేశారు. పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద బీసీ నాయకులు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి,కమ్యూనిస్టుల నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వారికి మనం స్వచ్ఛంద సంస్థ 414వ రోజున 200మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి బి ఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మర్రిగూడ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి అవలంబించడం సిగ్గుచేటని, బీసీ రిజర్వేషన్ విషయంలో ఇరు ప్రభుత్వాలు నువ్వే దొంగ అంటే నువ్వే దొంగ అనే విధంగా వ్యవహరిస్తున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దంటు జగన్, బీసీ సంఘం మండల అధ్యక్షులు పందుల రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు గౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, ప్యాక్స్ ఛైర్మన్ పందుల యాదయ్య గౌడ్,నాయకులు నల్ల యాదయ్య, మారగోని వెంకటయ్య, వల్లంల సంతోష్ యాదవ్, చెరుకు శ్రీరామ్, గంట రవి, ఏర్పుల అంజయ్య, యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** బీసీలకు42 రిజర్వేషన్లపై పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో మర్రిగూడ చౌరస్తా నుండి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ బీసీలకు42 రిజర్వేషన్ రాకుండా బిజెపి అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జక్కల అంజయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జిల్లా బాలకృష్ణ, కొట్టాల గ్రామ శాఖ కల్లెట్ల లింగయ్య, అబ్బనగొని యాదయ్య, చిలువేరు రామచందం మాజీ ఉపసర్పంచ్, ఎండి నజీర్ పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/ వేములపల్లి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ పిలుపుమేరకు మండల కేంద్రంలో సిపిఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బందును నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా యాదగిరి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకు వ్యతిరేకంగా ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని వామపాక్ష పార్టీలు బీసీ జేఏసీ లు కలిసి కట్టుగా ఐక్యత చాటుకోవడం సరైన చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు జిల్లా యశ్వంత్, పరమేష్,సాయి, సంతోష్ ,కార్తీక్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.





## సన్నవడ్లకు బోనస్ చెల్లింపులు

**ప్రజాపక్షం/మోతె** : సన్నవడ్లు పండించిన రైతులకు ప్రతి క్వింటాలకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం రెండు రకం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కేంద్రానికి తేవడంతో విధిగా పేరు నమోదు చేసుకోవాలని ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ అకౌంట్ తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కొండపల్లి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సిఈఓ అనంతరెడ్డి, పుల్లయ్య, వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం కోదాడ మండలం చిమిర్యాల క్లస్టర్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, చైర్మన్ కొత్త రఘుపతి, ఆర్‌డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్ అలీ, పాలకి సురేష్, వెంకటేశ్వర్లు, యేసోబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## దళారులను విక్రయించొద్దు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక దేవతలబండ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ కృష్ణ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని ఎఎన్ఎం మృతి

**ప్రజాపక్షం/వలిగొండ** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కర్ పెల్లి గ్రామం ప్రభుత్వ హాస్పిటల్‌లో విధులు నిర్వహించుకొని తిరిగి స్వస్థలం వలిగొండ వస్తున్న మార్గంలో ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# నాలుగు దశాబ్దాల తర్వాత..






## అలనాటి జ్ఞాపకాలు పదిలం!

### నాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన అలనాటి స్నేహితులు...

### నాటి జ్ఞాపకాలు తలచుకొని మురిసిపోయిన స్నేహబంధం...

**ప్రజాపక్షం/ హాలియా:** అరేయ్ రేపు బడికి సెలవు అందరం పెద్ద కాల్వకు ఈతకు పోతున్నం.. పొద్దుగాల రండి.. మధ్యాహ్నం క్రికెట్ ఆడేదుంది మళ్ళ... మ్యాచ్ గెలిస్తే మనందరికీ యాదన్న ఐస్ క్రీమ్ లు ఇప్పిస్తడు... ఇవి అలనాటి స్నేహితుల మధ్య జరిగిన సంభాషణలు.. ఈ సంభాషణలు నేడు ఆత్మీయ సమ్మేళనంలో కలిసిన స్నేహితుల మధ్య వచ్చిన అలనాటి మాటలు తలుచుకొని... ఆ మాటల్లో ఉన్న కల్మషం లేని ప్రేమను నెమరేసుకుంటూ తనివి తీర నవ్వుకున్న సందర్భం ఆ స్నేహితులను 40 సంవత్సరాల క్రితం జరిగిన రోజులకు తీసుకెళ్లింది. నాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన అలనాటి స్నేహితులు అంతా ఒకే వేదికపై ఆత్మీయ అలింగణం చేసుకొని ఒకరి బాగోగులు మరొకరు తెలుసుకుంటూ స్నేహభావంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఎంతో అన్యోన్యంగా కలిసిన ఈ ఒక్క రోజును ప్రశాంతంగా గడిపిన కార్యక్రమం ఒకటి హాలియా ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన హాలియా లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత విద్యార్థులందరూ తమ తమ స్నేహితులను కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి అల్లరి చేష్టలను చిన్నచిన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరి ఎలా ఉన్నారంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని బాల్య స్మృతులను నెమరేసుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా తిరిగి చూసి తమ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు. అలనాటి సరదా మాటలను ఎన్నింటినో తలచుకొని భావోద్వేగానికి గురయ్యారు. సహ పంక్తి భోజనాలు చేశారు. సరదా ఆటలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించి అక్షర జ్ఞానంతో తమ భవితకు పునాదులు వేసిన గురువులను ఆహ్వానించి పాదపూజ చేసి గొప్పగా సన్మానించి గురువులపై తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఎంతో విధేయతతో గొప్ప మనసు కలిగి ఉన్నత శిఖరాలను చేరిన తమ తమ విద్యార్థులను చూసి గురువుల కళ్ళు ఆనందభాష్పాలతో తడిసాయి. తమ కళ్ళముందే చిన్న మొక్కలు పెరిగి పెద్దయి వృక్షాలుగా మారి తమ కళ్లెదుట కనిపిస్తుంటే మనసు నిండిపోయిందని ఇంతకన్నా మాకేం కావాలని మా జీవితం ధన్యమైందని గురువులంతా ముక్తకంఠంతో ఆనందం వ్యక్తం చేశారు. తమ గురువులను సగౌరవంగా సత్కరించుకున్న విద్యార్థులు రోజంతా ఎంతో సంతోషంగా గడిపారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీపై వెళ్లిన పేలపోలు శైలజను ఎంఈఓ గుండా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు నరసింహారావు, ప్రభాకర్ రావు,పాండరయ్య, హనుమంతరావు, యాదగిరి రెడ్డి ,మోహన్ రెడ్డి, సత్యనారాయణ రాజు, మల్లయ్య, సోమయ్య , 1986వ సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు చిట్టిపోలు యాదగిరి, కాకునూరి వెంకటేశం, నక్క శేఖర్, షేక్ జలీల్,కుకుడాల ఆంజనేయులు,మహేందర్, పాల్వాయి శంకర్, గుర్రం శ్రీను, వాడాల వెంకటయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, వెంకటనారాయణ రెడ్డి, మాల కొండయ్య, నాగిరెడ్డి, చంద్ర శేఖర్, గంజి శ్రీను, నరసింహా, రవీంద్ర చారి, గంజి శ్రీను, శేఖర్, రవీందర్ రెడ్డి, అశోక్, వెంకట్ రెడ్డి, జితేందర్ రెడ్డి,సైదయ్య, అన్నపూర్ణ, శ్రీదేవి, జ్యోతి, నాగలక్ష్మి, యాదమ్మ, విజయ, పద్మ, ఆశ బేగం,సులోచన,మంగమ్మ పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం

**ప్రజపక్షం/వలిగొండ :** 42 శాతం బిసి బిల్లును అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, జిల్లా అధ్యక్షులు రాగిర్ కిష్టయ్య, మద్దెల రాజయ్య, గాజుల అంజయ్య, పలుసం స్వామి, పబ్బతి మల్లేశం, రేకల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వలిగొండ మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, రాసకొండ కృష్ణ, గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్, ఆమనగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/కారేపల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ధి ఉత్సవాల బహిరంగ సభను ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో పుచ్చకాయల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కారేపల్లి, కామేపల్లి మండలాల సంయుక్త కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత దేశములో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక జాతీయ రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనని, 1925 డిసెంబర్ 26న మొట్టమొదటిగా పార్టీ ఏర్పడినప్పుడు అనేక నిర్బంధాలను ఎదుర్కొందని నిషేధానికి గురైనప్పటికీ ఆనాడు సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందన్నారు. స్వాతంత్ర అనంతరం కార్మికుల హక్కులు రైతులు వ్యవసాయ కార్మికులు మహిళలు యువకులు విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు సమరసిల పోరాటాలు నడిపిందని తెలిపారు. బ్యాంకుల జాతీయకరణ పోడు భూముల పట్టాలు సమాచార హక్కు చట్టం లాంటి అనేక ప్రజా ఉపయోగ చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారా వచ్చినవేనని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శులు పాపిని సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటకృష్ణ, తాతా వెంకటేశ్వర్లు, బానోతు దల్‌సింగ్, జనంశెట్టి భూషయ్య, నామ అప్పారావు, పాటి అంతరామయ్య, పురం వెంకట్, వెంకటరెడ్డి, బండి శ్రీను, బాబు సింగ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన పరకాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. చాలా నిరుపేద కుటుంబం సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతి చెందిన కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.

## టైర్ పగిలి లారీ బోల్తా :తప్పిన పెను ప్రమాదం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మాడుగులపల్లి కుక్కడం మధ్యగల సాల్వెంట్ మిల్ వద్ద అప్ 29 టిఏ 8866 నెంబర్ గల లారీ హైదరాబాద్ నుండి గంద్రవానిగూడెం ఇటుక బట్టీకి పోతుండగా టైర్ పగిలి లారీ బోల్తా పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది.ప్రమాదం జరిగిన సమయంలో లారీలో డ్రైవర్ కపిల్ ఒక్కడే ఉండడం వలన తప్పిన పెను ప్రమాదం,స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్.

## మోతాదులో మత్తుమందు ఇచ్చినప్పుడే సర్జరీ విజయవంతం



**ప్రజాపక్షం/నల్లగొండ :** అంతర్జాతీయ మత్తు డాక్టర్ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఉత్తమ మత్తు డాక్టర్లను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ తరపున శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఒక మనిషికి ఆపరేషన్ అవసరం ఉన్నప్పుడు సర్జన్ తో పాటు మత్తు డాక్టర్ యొక్క ప్రాముఖ్యత కూడా చాలా ఉంటది. ఒక మనిషికి ఆపరేషన్ అవసరం ఉన్నప్పుడు సర్జన్ తో పాటు మత్తు డాక్టర్ యొక్క ప్రాముఖ్యత కూడా చాలా ఉంటది. మోతాదులో మత్తుమందు ఇచ్చినప్పుడే సర్జరీ స్మూత్‌గా విజయవంతంగా ముగిస్తుంది. కాబట్టి నల్లగొండ పట్టణంలో దాదాపు 15 మంది మత్తుడాక్టర్ల ఉన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎసిహెచ్ పుల్లారావు,ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి,ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ జార్జి ప్రవీణ్ డాక్టర్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## బంద్‌లో ఉద్రిక్తత

### పవన్ మోటార్స్ నెక్సా షో రూమ్ పై రాళ్ల దాడి పోలీసులకు ఫిర్యాదు చేసిన యాజమాన్యం..



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బంద్ కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లిలో గల పవన్ మోటార్స్ నెక్సా షో రూమ్ పై కొంతమంది బిజెపి,బీసీ నాయకులు రాళ్లతో దాడి చేసి అద్దాలు పగలగొట్టారని వారిపై పవన్ మోటార్స్ నెక్సా యాజమాన్యం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పవన్ మోటార్స్ ఎండి చంద్ర పవన్ రెడ్డి మంత్రి అన్న కుమారుడు అయినందున రాజకీయ కారణం చేత ఉద్దేశపూర్వకంగా దాడి చేశారని ఆరోపించారు. ఈ సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు అందడంతో రూరల్ ఎస్సై సైదాబాబు ఘటన స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

## దూడకు అరుదైన చికిత్స....



**ప్రజాపక్షం/కోదాడ :** మలద్వారం లేకుండా జన్మించిన బర్రెదూడకు కోదాడ ప్రాంతీయ వైదులు శనివారం అరుదైన చికిత్సతో తాత్కలిక మలద్వారం ఏర్పాటు చేసి దూడకు ప్రాణం పోశారు. వివరాలు ఇలా కోదాడ మండల పరిధి దొరకుంట గ్రామ శివారులోని పులిచింతల పునరావస కేంద్రం నెమలిపురి కాలనీకి చెందిన వనపర్తి తిరుమలాచారికి చెందిన బర్రె మూడు రోజుల క్రితం మగదూడకు జన్మనిచ్చింది. దూడకు సహజ సిద్దంగా మలద్వారం లేకపోవడంతో మలినాలు బయటకు రాక దూడ కడుపు ఉబ్బి, నొప్పితో విల,విలాడుతుంది. చికిత్స నిమిత్తం కోదాడ ప్రాంతీయ వైద్యశాలకు తీసుకుని రాగ ప్రాంతీయ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య పరీక్షించి దూడకు కృత్రిమ మలద్వారం ఏర్పాటు చేసి మలినాలను బయటకు రప్పించారు. దీంతో దూడ నొప్పి తగ్గి, ప్రాణాపాయం తప్పింది. అరుదైన చికిత్సను అందించిన డా॥ పెంటయ్యకు ధన్యవాదలు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో చంద్రకళా, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి బంద్ దేని కోసం?



**-ఇక్కడ మద్దతు - అక్కడ అడ్డగింత!**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిజెపి వ్యవహారం చాలా వింతగా ఉంది. అర్థం కానీ రాజకీయాలతో దేశ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న బిజెపి బిసిల రిజర్వేషన్‌లోనూ ద్వంద వైఖరిని అవలంభిస్తుంది. 42 శాతం రిజర్వేషన్ల కోసం బిసి జేఏసి బంద్‌కు పిలుపునిచ్చింది. ఆ బంద్‌కు బిజెపి మద్దతు ప్రకటించడంతో పాటు జెండాలు పట్టుకుని ప్రదర్శన చేయడం పట్ల రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ ఆమోదానికి పంపింది. గవర్నర్‌కు పంపడంతో పాటు తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. గవర్నర్ నుంచి ఆమోదం రాకపోవడంతో తొమ్మిదవ నెంబర్ జీవోను విడుదల చేసి స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించింది. పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రిని కలిసేందుకు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనకు సైతం బిజెపి మద్దతు ప్రకటించ లేదు. కేంద్రంలో బిసి రిజర్వేషన్‌ను అమలు చేయాల్సిన స్థానంలో ఉన్న బిజెపి అమలు చేయకుండా బంద్ పేరుతో తెలంగాణ బిసి సమాజాన్ని వంచించే ప్రయత్నం చేస్తుందన్న ఆరోపణలను వ్యక్తం చేస్తున్నారు. బిజెపి బంద్‌లో పాల్గొన్నప్పటికీ బిజెపి బంద్‌కు ప్రజల నుంచి ఎక్కడ కనీస స్పందన లభించ లేదు. మిగిలిన రాజకీయ పార్టీలు , సామాజిక కుల సంఘాలు, బిసి ఐక్య వేదిక బిజెపి గురించి కనీసం పట్టించుకోలేదు. మొత్తంగా బిజెపి వ్యవహారం తెలంగాణ సమాజానికి కొంత మేర అవగతమైనట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా బిజెపి ద్వంద వైఖరిని విడనాడి తక్షణం బిసి రిజర్వేషన్ బిల్లును అమలు చేసేవిధంగా తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ సమాజం కోరుతుంది.

# క్రీడాపోటీల్లో యూనివర్సల్ పాఠశాల పతకాల పంట





**ప్రజాపక్షం/తల్లాడ :** మండలస్థాయి పాఠశాలస్థాయి క్రీడాపోటీల్లో మండలపరిదిలోని యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు పతకాలపంట పండించారు. గత మూడురోజులుగా డాన్‌బోస్కో పాఠశాలలో మండల స్థాయి క్రీడాపోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ పోటీల్లో అత్యధిక పతకాలు యూనివర్సల్ విద్యార్థులు సాధించారు. బాలుర విభాగంలో సీనియర్ బాయ్స్ ఖోఖోలో మొదటి స్థానంలో నిలిచింది. సీనియర్ బాలికల విభాగంలో ఖోఖోలో ప్రధమస్థానంలో నిలిచింది. కబాడీ, వాలీబాల్ రన్నర్‌గా గెలుపొందారు. జూనియర్ బాలుర విభాగంలో ఖోఖో రన్నర్స్, జూనియర్ గర్స్ విభాగంలో ఖోఖో మొదటి బహుమతి గెలుచుకున్నారు. అథ్లెటిక్స్ విభాగంలో సీనియర్ 800 మీటర్స్, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో పి సాయిచరణ్ కి రెండో బహుమతి లభించింది. సీనిర్స్ గర్ల్స్ లాంగ్‌జంప్ 100 మీటర్స్ ఎన్ భార్గవి రెండోబహుమతి సాధించింది. సీనియర్ షాట్‌పుట్ నందు వి నందిని రెండో బహుమతి గెలుచుకుంది. జూనియర్ గర్ల్స్ లాంగ్ జంప్ నందు బి వేదవతి, రెండో బహుమతి సాధించింది. షాట్‌పుట్ నందు ఎస్‌కె ఆఫ్రిన్ రెండో బహుమతి సాధించింది. విజయం సాధించిన విద్యార్థులను పిఇటి నాగేశ్వరరావు, ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఉపాధ్యాయులు అభినందించారు.

# రాష్ట్రంలో 42% బిసి రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం/సుజాతనగర్:** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్  పిలుపుమేరకు సుజాతనగర్ మండలంలో సంపూర్ణంగా బంద్  జరిగింది. ఈ సందర్భంగా సుజాత నగర్ మండల కేంద్రంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు స్వచ్ఛందంగా బందు పాటించారు.  ప్రధాన సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు పరచకుండా  చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ అమలు చేయకపోతే మరింత ఉద్యమాలను ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోమరి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దసురు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు మండే హనుమంతరావు, శేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, టిఆర్ఎస్ నాయకులు బత్తుల వీరయ్య, అఖిలపక్ష నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగాల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు..!

**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ కేటిపిఎస్ కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి నిరుద్యోగుల నుండి భారీ మొత్తంలో నగదును తీసుకొని మోసం చేసిన సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో మధ్యవర్తి ప్రాణాలను కోల్పోవటం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. సెల్ఫీ వీడియోలో పేర్కొన్న వివరాల ప్రకారం పాత పాల్వంచకు చెందిన కొల్లిపాక శ్రీనివాసరావు అనే వ్యక్తి తనకు కేటిపిఎస్ ఉన్నతాధికారులతో దగ్గరి సంభంధాలు ఉన్నాయంటూ ప్రజలను నమ్మించాడు. మాయ మాటలకు పలువురు నిరుద్యోగులు ఆయన బుట్టలో పడ్డారు. లక్షల రూపాయలు ఆయన చేతిలో పోశారు. సుమారు 40 లక్షలకు పైగా అతడి ఖాతాలో జమయ్యాయి. ఎంతకూ ఉద్యోగాలు రాకపోవటంతో  ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయంటూ బాదితులు నిలదీశారు. దీనితో కొద్ది రోజులు ఓపిక పట్టండి ఉద్యోగాలు వస్తాయని నమ్మించాడు. కాలయాపన చేశాడు.

**మధ్యవర్తి సైదులు ఆత్మహత్య సెల్ఫీ వీడియో :**

ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా ఉన్న అనుముల సైదులు 8 లక్షలు, అతడి బామ్మర్థి నాలుగు లక్షలు చెల్లించారు. ఎంతకూ ఉద్యోగాలు రాలేదు. ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చిన వారు అడగటం మొదలుపెట్టారు. కొందరికి తన భార్య నగలు విక్రయించి చెల్లించాడు. నగదు చెల్లించిన మరి కొందరికి తిరిగి ఇవ్వకపోవటంతో సైదులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఇచ్చిన డబ్బులుతిరిగి ఇవ్వకపోగా శ్రీనివాసరావు నుండి వస్తున్న బెదిరింపులు తట్టుకోలేకపోయాడు. దీనితో 2024 మే 12వ, తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. తన మరణానికి ముందు తీసిన సెల్ఫీ వీడియోలో తాను కొల్లిపాక వెంకటేశ్వరరావు మాయ మాటలకు నమ్మి మోసపోయానని, నా మరణానికి శ్రీనివాసరావే కారణమని చెప్పాడు. అట్టి వీడియో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా సైదులు జ్వరంతో బాదపడుతూ 2025లో మృతి చెందాడని మరికొందరు అంటున్నారు. ఏది నిజమో, ఏది అబద్దమో అధికారులు జరిపే విచారణలో వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా సెల్ఫీ వీడియో వెలుగులోకి రావటంతో పట్టణంలో కలకలం రేగింది.

**ఇంత వరకూ ఫిర్యాదు రాలేదు :**

ఈ విషయంపై పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్‌ను వివరణ కోరగా ఇంత వరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

# రామన్నపేటలో బంద్ సంపూర్ణం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ రామన్నపేటలో సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి బీసీల ఉద్యమానికి మద్దతు తెలపిఆరు. మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ అఖిలపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6గంటల నుంచి దుకాణాలను బంద్ చేయించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జెండాలు పట్టుకోని మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించారు. గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు గోదాసు పృద్వీరాజ్, జమీరొద్దీన్, పలు పార్టీల నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, వనం చంద్రశేఖర్, ఎర్ర రమేష్, గొరిగె సోములు, జెల్లా వెంకటేశం, బొడ్డు సురేందర్, మునికుంట్ల లెనిన్, రచ్చ యాదగిరి, ఎండి.అక్రమ్, కల్లూరి నాగేష్, బావండ్లపల్లి బాలరాజు, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకి గ్రామంలో.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ మండలం లోని వెల్లంకి గ్రామంలో బీసీ సంఘం నాయకులు బంద్ చేయించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు కొంగరి జానయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, పోచబోయిన నరసింహా, గంజి భాస్కర్, గోదుమల సోమప్ప, దామోదర్, బర్ల నర్సింహా, జుంపాల అరవింద్, రుద్ర వెంకటేష్, చంద్రప్ప, కర్రె రమేష్, రావిటి రమేష్, ఆవనగంటి శంకర్, కట్ట మహేందర్, అయిటిపాముల పెద్దులు, కోరబోయిన నర్సింహా, పోచబోయిన మల్లేష్, మహేందర్, నకిరేకంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.... మంలడ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మార్కెట మాజీ వైస్ ఛైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, పున్నా వెంకటేశం, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బదుల రమేష్, అంతటి రమేష్, ఎస్‌కె.చాంద్, నాయకులు కోనూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రపాలనగరంలో...మండలంలోని ఇంద్రపాలనగరంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్‌లో భాగంగా రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ గర్దాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...బంద్‌లో భాగంగా మండల కేంద్రంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి మొగులయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న బీసీ వ్యతిరేక విధానాలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బీసీలకు మేలు చేసే పార్టీ బీజేపీనేనని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దావనూరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్‌చారి, మండల ఉపాధ్యక్షుడు బట్టె రమేష్, మండల కార్యదర్శి రేపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.









